# గిలి గింతలుపెట్టే కథ

వసుంధర

# వయాగ్రామి


## మా ఇంట్లో నేను

నా పేరు శీల. అమ్మ, నాన్న అసలు సిసలు తెలుగువాళ్ళు. మధ్యతరగతి కుటుంబీకులు. అమెరికా వచ్చి స్థిరపడ్డాక వాళ్ళిక్కడి వాతావరణంతోపాటు సంస్కృతికీ అలవాటుపడ్డారు. నేనేమో అమెరికాలో పుట్టడంవల్ల అమెరికన్ సిటిజన్ని. చిన్నప్పుడు అమ్మమ్మ, బామ్మ- మన భాష, సంస్కృతులపై గౌరవం పెంచారు. అందువల్ల అమెరికన్ బార్న్ కన్ఫ్యూజ్డ్ దేశీని. నాకు తెలుగు వ్రాయడం, చదవడం వచ్చు. కొత్తవారివేకాక పాతవారిలో చలం, రంగనాయకమ్మ వగైరాల కథలు, నవలలు కూడా చదివి అర్థం చేసుకోగలను. పెద్దయ్యేక అమ్మ, నాన్న నాకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. అది సాహిత్యం మహిమో, జీన్స్ ప్రభావమో లేక చూసిన ఇతర తెలుగు కుటుంబాల వాతావరణమో చెప్పలేను కానీ నాకు మాత్రం స్వేచ్ఛకంటే ప్రేమానురాగాలు, ఆప్యాయత ఉంటే- కట్టుబాట్లున్నా భరించొచ్చుననిపించేది. కానీ దబ్బొక్కటే ముఖ్యమన్నట్లు మసిలే అమ్మా, నాన్నా. నాకింకా పది నిండకుండానే కన్నుమూసిన అమ్మమ్మ. దగ్గరకొచ్చి ఉండడం వీలుకాని బామ్మ. వీటి ఫలితంగా కావాల్సిన ప్రేమానురాగాలు లభించడం లేదనే భావం పదేళ్ళ వయసుకే మొదలై క్రమంగా బలపడి నన్ను తీవ్ర అసంతృప్తికి గురిచేసింది.

ఆ బలహీనతను కనిపెట్టిన ఓ తెలుగబ్బాయి రాజు నా పదహారేళ్ళ వయసుని మోసం చేసాడు. ఆ బాధ పంచుకుందుకు అమ్మా నాన్నా కలిసిరాలేదు కానీ మరో స్నేహితుడు రజాక్ ముందుకొచ్చాడు. మీ హిందువులంతా ఇంతేనంటూ అతగాడు తప్పును మతం మీదకు నెడితే నిజమనుకుని మరోసారి మోసపోయాను. ఆ తర్వాత ఆసియా వారిది అవకాశవాదమన్న అమెరికన్ అబ్బాయి రాబర్ట్‌తో డేటింగ్ చేస్తే పరిచయం మూడేళ్ళు కొనసాగినా పెళ్ళి మాటే లేదు. నేను పెళ్ళి ప్రాధాన్యం వివరించి చెప్పేక అతడిలో స్పందన కలిగింది. ఐతే రాబర్ట్ నన్నుకాక ఓ తెల్ల అమెరికన్ అమ్మాయిని పెళ్ళి చేసుకుని- పెళ్ళిపట్ల నమ్మకం కుదిర్చినందుకు నాకు థాంక్సు కూడా చెప్పాడు. అప్పుడు నాకు తెలిసింది ప్రేమంటే అనుభూతి కాదనీ, అమ్మాయిల శరీరంతో ఆడుకునేందుకు అబ్బాయిలు చెప్పే అందమైన అబద్ధమనీ.

ఆ తర్వాత నుంచి నేను కాంక్షనే తప్ప ప్రేమని నమ్మలేదు. వయసులో కాంక్షకీ లోటు లేదు. అమెరికాలో కాంక్షతీరే అవకాశాలకీ లోటు లేదు. విచ్చలవిడిగా తిరుగుతూ జీవితంలో సంతోషాన్ని నింపుకుంటున్నాననుకున్నాను. ఏళ్ళు పెరుగుతున్నకొద్దీ ఆ అభిప్రాయం మరింత బలపడింది కానీ మనసులో ఏదో అశాంతి.

> వెంటనే వాటేసుకుందుకు నన్నాయన రెచ్చగొడుతున్నాడని అర్థమైంది. ఓసారి చుట్టూ చూసాను. ఒకరి బాహువుల్లో ఒకరు ఒదిగి నడుస్తున్న జంటలక్కడ చాలానే ఉన్నాయి. బలమైన కౌగిలిలో ఉన్నవి నాలుగు. ముద్దు పెట్టుకుంటున్నవి మూడు జంటలు నా కళ్ళబడ్డాయి. ఆరుబయట ముద్దుకి నేను వ్యతిరేకినే కానీ రామారావుపట్ల ప్రేమ ఋజువు చేసుకుందుకు మాత్రం దేనికైనా సిద్ధమే.



ఆలోచనల్లో ఏదో అసంతృప్తి.

నా వయసు ఇరవై దాటేక అమ్మా, నాన్నా పెళ్ళి సంబంధాలు చూస్తామన్నారు. కానీ అప్పటికే పుట్టిన విరక్తిభావం వల్ల, జీవితాంతం ఓ మగాణ్ణి తోడుగా భరించే మానసికశక్తి నాకు లేదు. కానీ ఒంటరితనం కూడా మనిషికి శాపమే కదా! దీనికి నా స్నేహితురాలు మ్యాగీ చెప్పిన పరిష్కారం - 'బీ యే సింగిల్ మదర్. హావే టెస్ట్ ట్యూబ్ బేబీ' అని. ఆ విధంగా నేనొక మంచి తల్లినై, నా బిడ్డని ప్రత్యేకంగా పెంచొచ్చు కాబట్టి అది నాకిష్టమే కానీ నా బిడ్డకు తండ్రెవరో తెలియాలని నా అభిమతం. అతడు అమ్మాయిల శరీరంతో ఆడుకునే వాడు కాక అసలు సిసలు ప్రేమికుడై ఉండాలనీ, నన్ను పెళ్ళి చేసుకోకపోయినా, నన్నూ నా బిడ్డనీ ప్రేమించాలనీ నా కోరిక. మానవ సంబంధాల్లో కూడా 'మేడ్ టు ఆర్డర్' సంస్కృతికి దోహదం చేసే ఈరోజుల్లో ఏదీ అసాధ్యం కాదని నా నమ్మకం.

చిన్నప్పట్నించీ నాకు తెలిసిన నవత అనే అమ్మాయిప్పుడు 'ఎడిసన్' పట్టణంలో స్త్రీ, పురుష సంబంధాల స్పెషలిస్ట్‌గా ఆఫీసు నడుపుతోంది. నా రిక్వైర్‌మెంట్స్ ఆమెకి ఫోన్ చేసి చెప్పాను. చెప్పి ఊరుకోలేదు. నేనాశించే అర్హతలతో, నన్నో బిడ్డకి తల్లిచేయగల పురుషుడికోసం నేనూ వెదుకుతున్నాను. అలా నాకు పాతికేళ్ళొచ్చేసాయ్.



## బ్రిడ్జివాటర్ గుడిలో

న్యూజెర్సీలో బ్రిడ్జివాటర్ పట్టణంలో ఉన్న వెంకటేశ్వరుని ఆలయం భక్తికి నిలయం. భక్తితోపాటు ప్రశాంతతకోసం కూడా అప్పుడప్పుడు నేనక్కడికి వెదుతుంటాను. ఒకరో జున అక్కడ కనిపించారు నాకు రామారావు, సీత. చూడగానే ఆయనకో నలభై ఏళ్ళుండొచ్చనుకున్నాను. ఆమె ఆయనకి సరైన ఈడూజోడూగా వుంది. చూడముచ్చట గొలిపే వాళ్ళ వాళ్ళ అన్యోన్యతనిబట్టి కొత్తదంపతులనుకున్నాను నాకు బాయ్ ఫ్రెండూ, అతడికి నేనూ మొహం మొత్తడానికి వారం రోజులే చాలా ఎక్కువని తెలిసిన స్వానుభవంతో. ఈ ముచ్చట ఎన్నాళ్ళులే అని వాళ్ళ గురించి మనసులో నవ్వుకున్నాను. కానీ ఆయన ఎవరితోనో మాట్లాడుతూ తన షష్ఠిపూర్తి ముచ్చట్లు చెబుతుంటే ఉలిక్కిపడ్డాను. వాళ్ళ కాపురం వయసు నలభై ఏళ్ళని తెలిసి షాక్ తిన్నాను. అన్నేళ్ళైనా మొహం మొత్తక, అంత వయసొచ్చినా చెక్కుచెదరక, నిలిచిన ఆ అన్యోన్యత రహస్యం రామారావు ఔన్నత్యమేనని నాకు తోచింది. స్వతహాగా ప్రేమమయి ఐన ఆదదానికి, అలా ప్రేమించే మగాడు దొరకడం ఎంతో అదృష్టమనిపించింది.

విడిగా రామారావు ఫోటో తీద్దామని ప్రయత్నిస్తే వీలుపడలేదు. వాళ్ళకి తెలియకుండా ఆ జంటనో ఫోటో తీసాను నవతకు చూపిద్దామని.

## ఎడిసన్‌లో నవత ఆఫీసులో

బ్రిడ్జివాటర్ నుంచి ఫిలడెల్ఫియా వెళ్ళే దారిలోనే ఉన్న ఎడిసన్ పట్టణం జనాభా సుమారు లక్ష. అక్కడ ఇండియన్సు బాగా ఎక్కువ. తెలుగువారికి ఇడ్లీ, దోస, పెసరట్టు వగైరాలు దొరికే హోటళ్ళే కాక, వారి అభిరుచికి తగిన నగలు, చీరలు, వీడియోలు దొరుకుతాయి. కొన్ని దుకాణాల ముందు తెలుగులో వ్రాసిన బోర్డులు కూడా వుంటాయి. బోర్డు తెలుగులో వ్రాయకపోయినా అక్కడే వుంది నవత ఆఫీసు.

నేను నవతకి ఫోటో చూపించాను. రామారావు గురించి చెప్పేలోగా నవత ఫోటోలో సీతని చూసి, "అరే ఈమె నా క్లయింట్" అంది. నాకప్పుడు సీత గురించి కొత్త విషయాలు తెలిసాయి.

సీత భర్త రామారావు 'కోరికల దూకుడు'లో గత ముప్ఫై ఏళ్ళుగా ఏ మార్పూ లేదు. సీతకి మాత్రం 'ఆ ఆసక్తి' క్రమంగా తగ్గుతూ వచ్చింది. భర్తంటే ఎంత ప్రేమున్నా 'ఆ విషయంలో' అంతగా సహకరించలేకపోతోంది. ఆమెపై అపరిమితమైన ప్రేమ కాబట్టి ఆయన అందుకామెను తప్పుపట్టడు, చిన్నబుచ్చడు. కానీ భార్యగా తనాయనకు న్యాయం చేయాలన్న తాపత్రయంతో ఆమె- వయాగ్రా తీసుకోవాలనుకుని స్త్రీ, పురుష సంబంధాల స్పెషలిస్ట్ నవతను కలిసింది.

వయాగ్రా ప్రభావం పురుషులపై ఉన్నంతగా స్త్రీలపై ఉండదని పరిశోధనలు చెబుతున్నాయి. కొంత ప్రయోజనమున్నా చాలని సీత అంటే, నవత ఆమెకి టెస్టులు చేయించింది. వచ్చిన రిపోర్టుల్నిబట్టి వయాగ్రావంటి కృత్రిమ ఉత్ప్రేరకాలు ఆమె శరీరారోగ్యానికి ప్రమాదమని తేలింది.

"ఇప్పుడు నాకో ఐడియా వచ్చింది. రామారావు కోరికలకి తట్టుకునే శక్తి సీతకి లేదు. సీత వయాగ్రా తీసుకుని ఆరోగ్యం పాడుచేసుకుందుకూ ఆయనొప్పుకోడు. నీకు భర్త కాలేకపోయినా, నీ బిడ్డకు తండ్రి కావడానికి రామారావు ఒప్పుకున్నాడనుకో. అప్పుడు నువ్వే సీతకి సైడ్ ఎఫెక్ట్స్ లేని వయాగ్రావై, జీవితమంతా ఆయన కోరిక తీర్చడానికి ఒప్పుకోవచ్చు. ఐతే రామారావుకి భార్యంటే పిచ్చి ప్రేమ. ఆయన నిన్ను తాకననొచ్చు. కానీ ఎంత గొప్ప ప్రేమికుడైనా పరాయి ఆడది తనంతతానే వలచి పిలిస్తే కాదనడానికి ఇది ప్రవరాఖ్యుడి కాలం కాదు. నీ టాలెంట్‌తో ముందాయన్ని సుముఖుణ్ణి చేయ్. తర్వాత సీతని ప్రేమ సెంటిమెంటుతో కొట్టు. మీ ముగ్గురి సమస్యలూ పరిష్కారమౌ

### నిప్పులేనిదే...

ధనాధన్ ధోనీ-ఓ సౌత్ సినీ హీరోయిన్‌ల ప్రేమాయణం అని ఇటీవల జోరుగా ప్రచారంలోకి వచ్చిందో వార్త. ఆ హీరోయిన్ 'కాంచనమాల కేబుల్ టీవీ' ద్వారా తెలుగు తెరకి పరిచయమైన కన్నడ భామ లక్ష్మీరాయ్. ప్రస్తుతం కన్నడ, తమిళ చిత్రాల్లో నటిస్తున్న ఈ ముద్దుగుమ్మ ఈ వార్తపై స్పందిస్తూ- 'ధోనీ నేను కలిసి హోటల్‌లో డిన్నర్‌కెళ్లాం. మాది కేవలం ఫ్రెండ్షిప్ మాత్రమే. అంతకు మించి మరేం లేదు. ఎఫైర్ వుంటే దాచుకోడానికి నేనేం భయపడను. నలుగురికీ చెప్పేస్తాను' అంటూ తేల్చిపారేసింది. ఏమైనా నిప్పులేనిదే పొగ వస్తుందా? చెప్పండి.

తాయ్" అంది నవత.


సరేనని నవత దగ్గర రామారావు చిరునామా, ఫోన్ నంబరు తీసుకున్నాను. ఆయనుండేది పెన్సిల్వేనియా రాష్ట్రంలోని ఫిలడెల్ఫియాలో. ఆయనకి ఫోన్ చేసి నన్ను క్లుప్తంగా పరిచయం చేసుకున్నాను. ఆయన అపాయింట్‌మెంటిస్తే చెప్పుకోవాల్సిన వ్యక్తిగత సమస్య ఉందన్నాను. పాతికేళ్ళ ఆడపిల్లని కదా..ఆయన ఫిలడెల్ఫియాలో వాషింగ్టన్ స్క్వేర్ పార్కులో నన్ను కలుసుకుందుకు అంగీకరించాడు.

## వాషింగ్టన్ స్క్వేర్ పార్కులో నేనూ, రామారావు

కులాసా కబుర్లు చెప్పుకునేవారికి ఉత్సాహాన్నీ, ప్రేమికులకి స్ఫూర్తినీ ఇచ్చే వాషింగ్టన్ స్క్వేర్ పార్కులో మోకాళ్ళు దిగని గోధుమరంగు స్కర్టు మీద, గులాబి రంగు లోనెక్ బ్లౌజు ధరించి ఎదురు చూస్తున్నాను. చెప్పిన టైముకి చెప్పిన చోటికి వచ్చిన రామారావు నన్నూ నా వంపుసొంపుల్నీ చూసి తడబడ్డాడు. ఏ సంకోచమూ లేకుండా చేసిన నా ప్రతిపాదన విన్నాక అతడిలో ఆ తడబాటు రెట్టింపైంది. తేరుకున్నాక అతడిలో కోపం బదులు ఆశ్చర్యం కనిపించడం నాకుత్సాహాన్నిచ్చింది. కేవలం మర్యాదకన్నట్లు నన్నాయన మందలించడానికి పూనుకుంటే, నా ఉత్సాహం ఇనుమడించింది.

ఒక్కసారైనా 'మా ఇద్దరి సమస్యలో మధ్య నీ జోక్యమేమిటని' కోప్పడలేదాయన. ఏకాంతంలో చేయి పట్టుకున్న మగాణ్ణి, 'ఎవరైనా చూస్తే' అని ఆడది మందలించడం, గ్రీన్ సిగ్నలేనంటాడు చలం 'బ్రాహ్మణీకం' నవల్లో. దాన్నిక్కడ మగాడికి వర్తింపజేసి, ఆయన కోప్పడకపోవడాన్ని గ్రీన్ సిగ్నల్‌గా తీసుకున్నాను. ఇక ఆ సదవకాశాన్ని వదులుకోదల్చుకోలేదు. ఇష్టమైన అబ్బాయిల్ని బాయ్‌ఫ్రెండ్స్‌గా చేసుకునేందుకు వేసే ట్రిక్స్‌లో పదోవంతు చాలు నాకీ ముసలాయన్ని సమ్మోహితుణ్ణి చేసుకుందుకు.

ఆయన అందాన్నీ, ఆకారాన్నీ పొగిడాను. చూపులు సెక్సీ అన్నాను. తర్వాత నన్నింప్రెస్ చేయడానికి అబ్బాయిలు వేసే ట్రిక్స్ చెప్పి, "మీ చేతలలా లేవుకానీ, చూపులలాగే ఉన్నాయి. సంస్కారం మిమ్మల్ని అదుపు చేస్తోంది. కానీ నేనిప్పుడు మీలో సంస్కారాన్ని కోరుకోవడం లేదు" అంటూ హింటిచ్చాను. ఒక్క ముద్దుకి చొరవ చేస్తాడని నా ఆశ. అదే జరిగితే..ఆయన నా గుప్పిట్లోకి వచ్చేసినట్లే.



ఆడపిల్లనంటూ అబ్బాయి ఛాట్ చేసినా..అందులో అసభ్య పదాలుంటే చాలు. అబ్బాయిలు ఇంటర్నెట్ వదలరు. మరిక్కడ అమ్మాయిని- ఎదుటే ఉండి మాటలతో రెచ్చగొడుతున్నాను. ముసలాయన లైన్లోకి రాడా? అందులోనూ నవత చెప్పిన ప్రకారం- ఆయనలో ముప్ఫై ఏళ్ళుగా తగ్గని కోరికల దూకుడు. వాటికి పడుతున్న ఆనకట్ట. ఇక కోర్కెల హోరుకి చెవులు బద్దలైపోవూ?

నాకు రామారావు ముఖంలో, చూపుల్లో వస్తున్న మార్పు తెలుస్తోంది. సమయం చూసి నెమ్మదిగా ఆయన చేయి నా చేతిలోకి తీసుకున్నాను. వాతావరణానికి చల్లబడ్డ ఆ చేతిలో చలనమొచ్చినా అది విదిలింపుకి కాదు. నేను మృదువుగా నొక్కాను. అప్పుడు థర్మామీటర్లో పాదరసంలా ఆయన ఉష్ణోగ్రత పెరుగుతున్నట్లు గ్రహించాను. ఆ చేతిని మరింత గట్టిగా పట్టుకుని ఆయనకి దగ్గరగా జరిగాను.

నాకు తెలుసు- ముద్దుకిక కొన్ని క్షణాలే వ్యవధి.

కానీ నా అంచనాలు తలకిందులు చేస్తూ ఆయన నాకు కాస్త దూరంగా జరిగి "సీత మనసు నొప్పించలేను" అన్నాడు పొడిగా.

ఆ మాటలు నాకు ముద్దుకి మించిన అనుభూతినిచ్చాయి. "సీత ఒప్పుకుంటే?" అన్నాను ఆయన కళ్ళలోకి చూస్తూ. ఆయన నోరు విప్పలేదు. కానీ కళ్ళలో ఊగుతున్న పచ్చజెండా కనపడింది. నాకు సీత అడ్రస్ మునుపే తెలుసు. ఫిలడెల్ఫియా డౌన్‌టౌన్‌లో ఉంటోందామె.

## సీత అపార్ట్‌మెంట్లో ఆమెతో నేను

కాలింగ్ బెల్ మ్రోగించిన రెండు నిముషాల్లో తలుపు తెరుచుకుంది.

గుమ్మంలో సీత. ఆకుపచ్చ రంగు చీరమీద అదే రంగు బ్లౌజు. పసుపురంగు మేనిఛాయ. గులాబి బుగ్గలు. నుదుట ఎర్రటి బొట్టు. అరవై ఏళ్ళున్నా నలభైలోపనిపించే ఆమె సింపుల్‌గా అందంగా అప్పుడే ప్రత్యక్షమైన దేవతలా వుంది. అప్రయత్నంగా నమస్కరించి, "మీరు సీత కదూ! నా పేరు శీల. నన్ను నవత పంపింది" అన్నాను.

ఆమె నవ్వి లోపలకి దారిచ్చింది. ఆ నవ్వులోని మనోహరత్వానికి అబ్బురపడుతూ లోపలికి నడిచాను.

ఇద్దరం సోఫాల్లో ఎదురెదురుగా కూర్చున్నాక, "మీ అపార్ట్‌మెంట్ కూడా మీకులాగే సింపుల్‌గా అందంగా ఉంది" అంటూ అభినందించాను.

సీత భారంగా నిట్టూర్చి, "నవత మిమ్మల్నెందుకు పంపింది?" అంది.

"మీకంటే చిన్నదాన్ని. నన్ను నువ్వనండి చాలు" అన్నాను. చెప్పాల్సిందెలా చెప్పాలో తోచక అందాకా ఆ మాటన్నాను.

"నవత నిన్నెందుకు పంపింది?" ప్రశ్న మార్చిందామె. అడిగిన పద్ధతినిబట్టి నా మాటకి విలువివ్వడంకంటే తన ప్రశ్నకి తొందరగా జవాబు రాబట్టడం ఆమెకి ముఖ్యమనిపించింది.

"టెస్టు రిపోర్టుల్ని బట్టి వయాగ్రా మీ శరీరారోగ్యానికి ప్రమాదమట" ఎటో చూస్తూ

## సిమ్రాన్ తీరు

తెలుగు, తమిళ సినీ రంగాల్లో దాదాపు పదేళ్లపాటు హీరోయిన్‌గా రాణించిన సిమ్రాన్ పెళ్లి తర్వాత కొంత గ్యాప్‌తో తిరిగి సినిమాల్లోకి వచ్చింది. అయితే హీరోయిన్‌గా వచ్చిన ఒకటి రెండు సినిమాలు ఫ్లాపయ్యాయి. ఇటీవల వచ్చిన 'సూర్య సన్నాఫ్ కృష్ణన్' సినిమాలో తల్లి పాత్ర చేసింది సిమ్రాన్. అలాంటి తరహా పాత్రలతో కొంతమంది నిర్మాతలు ఆమెని సంప్రదిస్తే 'అలాంటి తల్లిపాత్రలు వేయను. హీరోయిన్ వేషాలైతే చెప్పండి' అందిట సిమ్రాన్. ముప్ఫ య్యేళ్లు పైబడిన సిమ్రాన్, పైగా హీరోయిన్‌ల రేస్‌లో ఎప్పుడో వెనకబడిన ఆమెకి ఇంకా కుర్ర వేషాలు ఎవరిస్తారు చెప్పండి.

అన్నాను.

కాసేపు మా ఇద్దరి మధ్యా నిశ్శబ్దం. దాన్ని ఛేదిస్తూ "ఆ మాట నాకు ఫోన్ చేసి చెప్పొచ్చు. నిన్నెందుకు పంపినట్లు?" ఆమె ప్రశ్న మళ్ళీ మొదటికొచ్చింది.

ఆ గొంతులో అసహనాన్ని గుర్తించి ఓ క్షణం తటపటాయించాను. రోట్లో తల పెట్టేక రోకటిపోటుకి వెరవనేల అనుకుంటూ ధైర్యం చేసి, "మీ ఆరోగ్యం దెబ్బతినకుండా వయాగ్రా ప్రయోగించే వీలుంది. అది నేను చెప్పగలనని నవత నన్ను మీ దగ్గరకి పంపింది" అన్నాను.

"అంటే?" అందామె. ఆమె గొంతులో ఆశ్చర్యం, కుతూహలం, అనుమానం తమాషాగా కలిసాయి.

"అంటే నేనే వయాగ్రాని" అనేసాను.

అర్థంకాలేదో, షాక్ తిందో చెప్పలేను కానీ సీతకి కాసేపు మాటలు రాలేదు. అది అవకాశంగా తీసుకుని నేనామెకి నా కథ పూర్తిగా చెప్పాను. రామారావుని కలిసిన విషయం మాత్రం దాచిపెట్టాను.

సీత గంభీరంగా, "ఆడది మరో ఆడదాంతో ఏమైనా పంచుకోగలదు కానీ భర్తను మాత్రం పంచుకోలేదు. అలా పంచుకోవడం ఆయన్ని వదులుకోవడంతో సమానమని నీకు తెలుసనుకుంటాను" అంది.

అప్రయత్నంగా "ఇక్కడ పంచుకునే ప్రసక్తి ఉందా?" అని నాలిక్కరుచుకున్నాను. అంత మాటన కుండా ఉండాల్సిందని మనసు మందలించింది. సీత మాత్రం నన్ను మందలించలేదు సరికదా, "నేనొప్పుకున్నా ఆయనొప్పుకోరు" అంది. అని నవ్వింది కూడా.

"నేనొప్పిస్తాను" అన్నాను నమ్మకంగా.

"నీ నమ్మకానికి ముచ్చటేస్తోంది. ఇంతవరకూ నేనొప్పించలేకపోయింది ఆయన చేత ఒప్పించగలిగిన వారు లేరు. నువ్వు విజయం సాధించాలని మనసారా దీవిస్తున్నాను. వెళ్ళి రా" అని మళ్ళీ నవ్వింది.

ఆశ్చర్యపోయాను, "మీరీమాట మనస్ఫూర్తిగా అంటున్నారా?" అన్నాను అపనమ్మకంగా.

"మనస్ఫూర్తిగా అనకపోతే నేనాయన్ని ప్రేమించడం లేదని అర్థం. ఇక వేరే ప్రశ్నలొద్దు. బెస్టాఫ్ లక్" అని దేవతలా నవ్విందామె. అప్రయత్నంగా చేతులు జోడించి సెలవు తీసుకున్నాను.

అంత సులభంగా అనుకున్నది సాధించినందుకు మనసులో నన్ను నేనే అభినందించుకున్నాను. ఇక వెంటనే రామారావుకీ విషయం చెప్పాలి. అందుకు పార్కు అచ్చిరాలేదని ఈసారి ఆయన్ని కలుసుకుందుకు కాండెన్‌లో అడ్వెంచర్ అక్వేరియమ్‌ని అనుకుని ఉన్న డెలవేర్ నదీతీరాన్ని ఎన్నుకున్నాను.

## డెలవేర్ నదీతీరంలో ప్రేమజ్ఞానం

అడ్వెంచర్ అక్వేరియంలో సొరచేపల్ని కూడా చేత్తో తాకొచ్చు. తిమింగలాల పరిమాణాన్ని అంగుళం దూరం నుంచి చూడొచ్చు. 4-డీ సినిమా అనుభూతి పొందొచ్చు. కానీ నేనూ, రామారావూ అప్పుడప్పుడు కళ్ళతోనూ, అస్తమానూ మనుసులతోనూ ఒకరినొకరు మాత్రమే చూసుకుని డెలవేర్ నదీతీరం చేరుకున్నాం. అక్కడ కూడా ఎగసిపడే అలల్ని మించిన భావతరంగాల తాకిడి మాకు పరిసరాల దృష్టి లేకుండా చేసింది.

నేను చెప్పింది ఆకళింపు చేసుకున్న రామారావు, "అనుకున్నది సాధించావు. అభినందనలు. ఐతే మనిషి యంత్రం కాదు, జంతువు కాలేదు. అనుబంధానికి ప్రేమ జతపడినప్పుడే మనం మనుషుల్లా దగ్గిర కాగలం. నువ్వేమో వయసు, అందం ఉన్న చిన్నదానివి. నేను నిన్ను ప్రేమిస్తే ఏ మాత్రం ఆశ్చర్యం లేదు. కానీ నీకంటే నలభై ఏళ్ళు పెద్దవాణ్ణైన నన్ను నువ్వు ప్రేమిస్తున్నావంటే నమ్మడం కష్టం" అన్నాడు.

"ప్రేమించాను కాబట్టే మీ వెంటబడ్డాను" అన్నాను.

"నేను సీత ప్రేమని చవి చూసినవాణ్ణి. నీకు దగ్గిరవడమంటే సీతను వదులుకున్నట్లే. మరి సీత ప్రేమ అసామాన్యం. ప్రేమలో నువ్వామెకు సాటి రాగలవా?" అన్నాడు.

"అవకాశమిస్తే ఆమెకు సాటిరావడమే కాదు ఆమెని మించగలనని ఋజువు చేస్తాను" అన్నాను. సీతను ఓడించడానికి నా వయసే చాలని నా నమ్మకం.

"ఐతే ఋజువు చేసుకునే అవకాశం ఈ క్షణంలోనే నీ ముందుంది" అన్నాడాయన.

వెంటనే వాటేసుకుందుకు నన్నాయన రెచ్చగొడుతున్నాడని అర్థమైంది. ఓసారి చుట్టూ చూసాను. ఒకరి బాహువుల్లో ఒకరు ఒదిగి నడుస్తున్న జంటలక్కడ చాలానే ఉన్నాయి. బలమైన కౌగిలిలో ఉన్నవి నాలుగు. ముద్దు పెట్టుకుంటున్నవి మూడు జంటలు నా కళ్ళబడ్డాయి. ఆరుబయట ముద్దుకి నేను వ్యతిరేకినే కానీ రామారావుపట్ల ప్రేమ ఋజువు చేసుకుందుకు మాత్రం దేనికైనా సిద్ధమే.

నేను రామారావుకి దగ్గిరగా జరిగి ఆయన చేయి నా చేతిలోకి తీసుకుని, "నేను మీదాన్ని. నన్నేం చేస్తారో, చేసుకుంటారో అంతా మీ ఇష్టం" అన్నాను అదే నా ప్రేమకి ఋజువన్నట్లు. ఆయనకోసం సీత కూడా అంత త్యాగం చేయలేదని నాకు తెలుసు.

రామారావు నా చేయి మృదువుగా విడిపించుకుని, "చేయాల్సింది నేను కాదు, నువ్వు" అన్నాడు.

"ఏం చేయమంటారో మీరే చెప్పండి. నిస్సంకోచంగా చేస్తాను" అన్నాను.

"నామీద ప్రేమతో సీత నన్నే వదులుకుందుకు సిద్ధపడింది. మరి నువ్వు కూడా నన్ను వదులుకుందుకు సిద్ధమేనా?" కొంటెగా నవ్వుతూ అన్నాడాయన.

నాకు నోట మాట రాలేదు. ఇంతకాలంగా ప్రేమకు నేనిచ్చుకున్న నిర్వచనం ఆ మాటలకు వెలవెలబోగా ప్రేమంటే ఏమిటో అప్పుడు తెలిసింది నాకు.

ఆయన నన్నుప్రేమగా చూస్తూ, "జీవితంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోకు. వయాగ్రాతో ప్రేమ దొరకదు. వయాగ్రామి ప్రియురాలు కాలేదు. ఇప్పటికీ నాకు నీమీద ప్రేముంది. నీకు ఈడూజోడూ అయిన వాణ్ణి, నీ మనసుకు నచ్చేవాణ్ణీ- నేను, సీతా చూస్తాం. ఓసారి మా ఇంటికి రా" అని వెళ్ళిపోయాడాయన.

నిజానికి నేనప్పుడు వయాగ్రామినౌదామనుకున్నందుకు సిగ్గుతో తలదించుకోవాలి. కానీ ప్రేమకు నిర్వచనం అనిపించే రామారావు, నామీద ప్రేమతో తీసుకున్న బాధ్యత నాకు జీవితంపై కొత్త ఆశలు నింపి నా మనసుని ఉత్సాహంతో కూడిన సంతోషంతో నింపింది. అప్పుడే నాకు పదేళ్ళ వయసునుంచీ లేవసుకున్న ప్రేమానురాగాలు దొరికినట్లైంది.

☆

